క్లుప్తంగా

హజ్‌యాత్రికులకు వ్యాక్సినేషన్


వ్యాక్సినేషన్ కార్యక్రమంలో అధికారులు

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు నగరంలోని టెలిఫోన్‌కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం హజ్‌యాత్రకు వెళ్లే యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. 65 ఏళ్లు పైబడి వారికి మూడు రకాల టీకాలు, 65 ఏళ్ల లోపు ఉన్నవారికి రెండు రకాల వ్యాక్సిన్‌లు వేయనున్నట్లు డీఎంహెచ్‌ఓ ప్రభావతిదేవి, డీఐఓ రవిరాజు తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ మంగళవారం వి.కోట ప్రభుత్వ ఆస్పత్రిలో, తూర్పు మొగసాల అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం వ్యాక్సిన్ వేయనున్నారన్నారు. యాత్రకు వెళ్లే ముస్లింలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

దేవేంద్రన్‌కు డాక్టరేట్



చిత్తూరు కలెక్టరేట్: నగరానికి చెందిన సాంఖ్యాక శాస్త్ర అధ్యాపకులు దేవేంద్రన్‌కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు తిరుపతి జిల్లా ఎస్వీ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ దామ్లానాయక్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. అధ్యాపకులు దేవేంద్రన్ స్టాటిస్టికల్ డయాగ్నొస్టిక్ స్పెసిఫికేషన్ టెస్ట్స్ ఇన్ రిగ్రెషన్ అనాలసిస్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య అధ్యాపకులు భూపతినాయుడు పర్యవేక్షణలో ఆయన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

ఇంటివద్దే వైద్యం

గుడిపాల: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పైసా ఖర్చులేకుండా, సమయం వృథా కాకుండా ఇంటివద్దే వైద్య సేవలు అందుతున్నాయని బొమ్మసముద్రం పీహెచ్‌సీ డాక్టర్ రష్మిత అన్నారు. మండలంలోని తిమ్మయ్యపల్లెలో సోమవారం ఆమె ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరం ఏర్పాటుచేసి ఓపీ (అవుట్ పేషెంట్) సేవలందించారు. 65 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సిబ్బంది శ్రీలక్ష్మి, దివ్య, సరిత, కిరణ్‌కుమారి, శివగామి పాల్గొన్నారు.


రోడ్డుపై బైఠాయించి, ఆందోళన చేస్తున్న దళితులు

గురజాలపై సుమోటోగా కేసు నమోదు చేయాలి

గుడిపాల: చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలంటూ సోమవారం మండలంలో దళితనాయకులు, మహిళలు రోడ్డుపై బైఠాయించారు. టీడీపీ నాయకులకు దళితులంటే అంత అలుసా అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ కార్యాలయం ఆవరణలో మండల ఎస్సీ నాయకులు రజినీకాంత్, శిలంబరసన్, సామువేల్, కారిమేఘన్, రాజా,రఘు, క్రిష్ణన్, దిలీప్, ప్రేమ్, సూర్య, సంపత్, బాలాజి, యోవాన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ ''మీరు మొగుళ్లను వదిలేస్తారంట కదా..'' అంటూ హేళనగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. ఇకపై మండలంలో ఆయన మాట్లాడిన వీడియోలను ప్రతి ఒక్కరికీ చూపిస్తామన్నారు. వెంటనే ఎన్నికల కమిషన్ ఆయనపై సుమోటోగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.


ఆందోళనలో మాట్లాడుతున్న దళిత మహిళ

దళితులంటేనే టీడీపీకి చులకన

- ఫ్యాను గుర్తుకు ఓటేసి, సంక్షేమం తెచ్చుకుందాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి
- తుమ్మిందలో జోరుగా ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్(కాణిపాకం): దళితులందరూ వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారని, టీడీపీ వాళ్లకు కడుపు మంటగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరు మండలం తుమ్మింద గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీకి దళిత మహిళలంటే కూడా తమ్ముళ్లకు చిన్నచూపని చెప్పారు. రెండు రోజుల క్రితం టీడీపీ అభ్యర్థి దళిత మహిళలను అసభ్యకరంగా మాట్లాడిన ఘటన గుర్తు చేశారు. ఇలాంటివారికి ఓటు అనే ఆయుధంతో మహిళలంతా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు తరహాలోనే టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి సైతం దళితులను చులకనగా చూస్తున్నారన్నారు. దళిత మహిళలకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే దళితులకు అన్ని రకాలుగా మేలు జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో నారాసుర పాలన రాకుండా ఉండాలంటే మనమంతా కలిసికట్టుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ త్యాగరాజులు, వైస్ ఎంపీపీలు రంజని, జయరాం, నాయకులు సంపత్, తుమ్మింద కుమార్, నంద, సురేష్, జయపాల్ నాయుడు, తులసి, రాజేంద్ర, వెంకటేష్, జగదీష్, బాబు, కుమార్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

చిత్తూరు కార్పొరేషన్: ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజయానందరెడ్డి అన్నారు. సోమవారం 30వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను, వృద్ధులను ఓట్లు అభ్యర్థించారు. ప్రతిపక్షం ఒంటరిగా జగన్‌ను ఎదుర్కోలేక చంద్రబాబు గుంపులు కట్టి వస్తున్నాడన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. ఎన్నికలయ్యాక టీడీపీ వాళ్లెవరూ ఇక్కడ కనిపించరని చెప్పారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, నాయకులు మున్నీర్, శివ, అక్రమ్, చాపు, అను, అల్తాఫ్, సైఫ్, అల్తాఫ్ కౌసర్, ఇమ్రాన్, నౌషాద్, నవాజ్, అజాద్, అఫ్సర్, ఆసిఫ్, జహింగీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 35వ డివిజన్ కార్పొరేటర్ పుష్పలత డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈవీఎం నమూనాను చూపించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. 44వ డివిజన్ నాయకులు గఫార్, వరలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

జన్మభూమి కమిటీలే రాజ్యమేలాయి

కమ్మ సామాజిక వర్గానికి చంద్రబాబు చేసింది శూన్యమని జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు అన్నారు. చిత్తూరు మండలం పోతురాజులపల్లి, చింతలగుంట, పెరుమాళ్లకండ్రిగ గ్రామాల్లో కమ్మ సామాజిక వర్గ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసి జగనన్న చేసిన మేలును వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలే రాజ్యమేలాయని చెప్పారు. పథకాలన్నీ కూడా ఆ పార్టీ నాయకులే కట్టబెట్టుకున్నారన్నారు. అయితే ఈ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా కమ్మ సామాజిక వర్గంలోని మహిళలకు ఈబీసీ నేస్తం పథకం అందించారన్నారు. ఈ మంచిని గుర్తించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అమరనాథ్‌రెడ్డి, కమ్మ సామాజికవర్గ నాయకులు బొజ్జలనాయుడు, పరంధామయ్యనాయుడు, ప్రభాకర్‌నాయుడు, అశోక్‌నాయుడు, గోవిందనాయుడు, రవినాయుడు, హేమంత్‌నాయుడు, బాబునాయుడు, సూరినాయుడు, దామోదరం నాయుడు, బాలాజీ నాయుడు, ప్రసాద్‌నాయుడు, రుకేష్‌నాయుడు, నరసింహులునాయుడు, సుబ్రమణ్యం నాయుడు, శివయ్యనాయుడు, యోగేశ్వరనాయుడు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

గుడిపాల: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బొమ్మసముద్రం, 189కొత్తపల్లె, నారగల్లు, సీఎంకండ్రి, గట్రాళ్లమిట్ట పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఇంటి వద్దే అందిస్తున్న సేవలు గురించి ఓటర్లకు వివరించారు.





గుడిపాల: కొత్తపల్లెలో నాయకుల ప్రచారం, చిత్తూరులో ఓటడుగుతున్న నాయకులు గఫార్, వరలక్ష్మి, ప్రచారంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి, ఎన్నికల ప్రచారంలో కమ్మ సామాజిక వర్గనాయకులు

విజయానందరెడ్డి చేసిన సేవలపై బుక్‌లెట్


బుక్‌లెట్‌ను చూపుతున్న నాయకులు

గుడిపాల: చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి గత నాలుగేళ్లుగా చిత్తూరుకు చేసిన అభివృద్ధిపై బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు సోమవారం బుక్‌లెట్‌ను విడుదల చేసి ఇంటింటికీ అందజేశారు. వారు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా విజయానందరెడ్డి చిత్తూరుకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈ బుక్‌లెట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేసి, ఓట్లను అడుగుతామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, శిలంబరసన్, రమేష్, ప్రసాద్‌గౌడ్‌ం నీల్‌రాజ్, విద్యాసాగర్‌రెడ్డి, సురేష్, సుశేంద్రారెడ్డి, దినేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రలోభాలపై ఫిర్యాదు చేయండి

చిత్తూరు కలెక్టరేట్: ఓటర్లను ఎక్కడైనా ప్రలోభాలకు గురిచేసినట్లు తెలిస్తే, నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు అన్నారు. ఆయన సోమవారం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆర్‌ఓ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ఓటు హక్కు కల్పించామన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు. ఉద్యోగులు కొంతమంది పొరబాటున కలెక్టరేట్‌కు వెళ్లడంతో అక్కడ ఓటు లేదని ఆందోళన చెందారని వివరించారు. తిరిగి పీవీకేఎన్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. చిత్తూరు నియోజకవర్గంలో రెండు రోజుల్లో 2,573 మంది ఉద్యోగులు, 49 మంది వృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్ విధానంలో పోస్టల్‌బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.



ఓటర్ల వివరాలు

1955లో చిత్తూరులో ఓటర్లు
37,569

ప్రస్తుతం నియోజకవర్గ ఓటర్లు
2,01,741

నియోజకవర్గ సమాచారం


సచివాలయాలు	-	77
రైతు భరోసా కేంద్రాలు	-	26
వెటర్నరీ ఆస్పత్రులు	-	7
అర్బన్/విలేజ్ క్లినిక్‌లు	-	29
ఎంఎస్‌ఎంఈలు	-	873

పురుషులు
97,765

మహిళలు
1,03,023

ఇతరులు	-	34
సర్వీస్ ఓటర్లు	-	868
ఎన్‌ఆర్‌ఐలు	-	51

చిత్తూరు నగర స్వరూపం



చిత్తూరు.. రాష్ట్ర పటంలో చిట్టచివర అడుగుభాగంలో విసిరేసినట్టు కనిపిస్తుంది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు ఉంటే చిత్తూరు క్రమసంఖ్య 172. రాష్ట్ర ముఖచిత్రంలో అట్టడుగుభాగంలో కనిపించినా, చిత్తూరుకు మాత్రం చరిత్రలో ప్రత్యేక పేజీలున్నాయి. తెలంగాణలోని జంట నగరాల్లో ఉర్దూ లాగే.. చిత్తూరు నగరంలో అడుగుపెట్టగానే ద్రవిడ భాషల్లో ఒక్కటైన తమిళం పలకరిస్తుంది. ×ఇన్నా తంబీ.. ఇన్న వేండుం..(ఏం తమ్ముడు, ఏం కావాలి)₹ అంటూ వినిపించే పలుకులు, కొత్త వారికి తాము తమిళనాడులో ఏమైనా ఉన్నామా అనే భావన కలిగిస్తుంది. ఇక రాష్ట్రంలో ఏర్పాటైన ప్రభుత్వాలకు సంబంధం లేని వ్యక్తులు ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలుపొందడం కూడా విశేషమే. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలో తమిళనాడు నుంచి వేరుపడ్డ చిత్తూరు నియోజకవర్గ ముఖచిత్రంపై ప్రత్యేక కథనం.

–చిత్తూరు అర్బన్

నియోజకవర్గ ముఖచిత్రం — చిత్తూరు

సిట్రూర్.. చిత్తూరు

చరిత్ర వినూత్నం

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	26,408	31.02
వైఎస్సార్ పెన్షన్ కానుక	26,803	263.87
వైఎస్సార్ చేయూత	14,757	66.17
వైఎస్సార్ ఆసరా	29,235	98.51
వైఎస్సార్ రైతుభరోసా	16,712	75.64
ఇంటినిర్మాణానికి(నేరుగా చెల్లింపు)	6,327	73.93
వైఎస్సార్ సున్నా వడ్డీ(ఏం)	30,153	13.30
వైఎస్సార్ కాపునేస్తం	1,077	45.82
ఉచిత పంటల బీమా	4,111	1.92
జగనన్న విద్యాదీవెన	12,889	34.93
జగనన్న వసతి దీవెన	9,978	15.46
వైఎస్సార్ నేతన్న నేస్తం	25	0.16
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,110	6.08
వైఎస్సార్ బీమా	491	7.11
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	764	0.45
వైఎస్సార్ వాహన మిత్ర	2,105	7.32
సున్నావడ్డీ పంట రుణాలు	3,173	1.01
మొత్తం	1,87,121	742.70

ఇతర పథకాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న చేదోడు	1,461	56.67
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	5,947	22.57
రేషన్‌కార్డుదారులకు కోవిడ్‌సాయం	51,478	5.14
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,595	2.23
వైఎస్సార్ లా నేస్తం	13	0.08
వైఎస్సార్ కళ్యాణమస్తు	9	0.69
అర్చకులు/ఇమాంలు/పాస్టర్లకు	191	0.095
మొత్తం	62,764	రూ.87.47

నాన్ డీబీటీ పథకాల లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
జగనన్న తోడు	1,17,734	621.55
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	3,678	7.58
జగనన్న గోరుముద్ద	3,800	3.76
జగనన్న విద్యాకానుక	10,950	7.77
ఇళ్లస్థలాలు (భూసేకరణ,పరిహారం చెల్లింపు)	4,987	124.67
మొత్తం	1,41,119	రూ.765.15

చిత్తూరు ప్రత్యేకతలు

- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (సీఎంసీ) చిత్తూరు నియోజకవర్గంలోని గుడిపాల మండలం, చీలాపల్లె గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో పురుడుపోసుకోగా.. ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇదే ఆస్పత్రి వంద నుంచి 300 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ అవుతోంది.
- చిత్తూరులో ఉన్న న్యాయస్థానాలు మద్రాసు ఉమ్మడి రాష్ట్రం తరువాత అత్యంత పురాతనమైనది. దాదాపు 150 ఏళ్ల క్రితమే చిత్తూరులో జిల్లా కోర్టు, ఇతర న్యాయస్థానాలు ఏర్పడ్డాయి.
- చిత్తూరు నగరంలోని కట్టమంచిలో వెలసిన కులందీశ్వర స్వామి ఆలయం, అగస్త్యేశ్వర స్వామి (ఈశ్వర) ఆలయం, రాజుల ఆలయంలు చోళరాజుల నిర్మాణానికి సాక్ష్యంగా ఉన్నాయి.
- చిత్తూరు నుంచి తమిళనాడు రాష్ట్ర సరిహద్దు 16 కి.మీ దూరంలో ఉంది. ఇదే నియోజకవర్గంలో కొద్ది దూరం ఏపీ నెట్‌వర్క్, మరికొద్ది దూరం తమిళనాడు నెట్‌వర్క్‌తో సెల్‌ఫోన్ టవర్లు కనెక్ట్ అవుతాయి.
- ఆధ్యాత్మిక ప్రాంతాలైన సత్యప్రమాణాల ఆది దేవుడు కాణిపాకం వినాయకస్వామి ఆలయం చిత్తూరుకు 11 కి.మీ దూరంలో, పంచభూతాల్లో ఒకటైన అగ్నిలింగంగా ప్రసిద్ధిగాంచిన తిరువణ్ణామలై అరుణాచలం, మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరిన బంగారు గుడి (వేలూరు శ్రీపురం)కు చిత్తూరుకు సమీపంలోనే ఉన్నాయి.
- తమిళ సంస్కృతిలాగే చిత్తూరులో పౌర్ణమి కంటే అమావాస్యకు అత్యంత భక్తితో, ఆలయాల్లో, ఇళ్లల్లో పూజలు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

- తెలుగునాట తమిళ సంస్కృతి మిళితం
- విభిన్న సంప్రదాయాలు, యాసలు
- 14 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ చరిత్రాత్మక విజయం

పురుడుపోసుకుందిలా..

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ఉత్తర ఆర్కాడు జిల్లాలో ఉన్న ఓ చిన్న కుగ్రామమే ×సిట్రూర్₹. తమిళ భాషలో చిన్న ఊరు అని దీనికి అర్థం. కాలక్రమేణా సిట్టూరు.. తరువాత చిత్తూరుగా స్థిరపడింది. అప్పటి వరకు మద్రాసు రాష్ట్రంలో చిట్రఊర్.. 1911, ఏప్రిల్ 1వ తేదీన అవతరించింది. అప్పటి ఉత్తర ఆర్కాట్‌లో తెలుగు మాట్లాడే పలమనేరు, మదనపల్లె, వాయల్పాడు, జమిందారులున్న పీలేరు, పుంగనూరు, శ్రీకాళహస్తి, పుత్తూరు, కార్వేటినగరం ప్రాంతాలు, 1960లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు నేపథ్యంలో చిత్తూరులో ఉన్న తిరుత్తణి తాలూకాను చెంగల్‌పట్టు జిల్లాలో కలిపారు. కడప, నెల్లూరు జిల్లాల నుంచి కొన్ని తాలూకాలు కలిపి చిత్తూరు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు జిల్లా పురుడుపోసుకుంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడంతో ఇక్కడ తెలుగుతోపాటు తమిళం మాట్లాడేవారి సంఖ్య ఎక్కువ. అలాగే కన్నడం మాట్లాడేవారు లేకపోలేదు. హైదరాలీ గుర్రంకొండ నవాబు కుమార్తె ఫక్రున్నిసాను వివాహం చేసుకోగా వీరికి పుట్టిన సంతానమే టిప్పు సుల్తాన్. రెండవ మైసూరు యుద్ధం జరుగుతున్న సమయంలో చిత్తూరులోని నరసింగరాయనిపేట వద్ద హైదరాలీ 1782, డిసెంబరు 6న క్యాన్సర్‌తో మరణించినట్లు చరిత్ర చెబుతోంది. ఇక 1953లో చిత్తూరు పట్టణం, గుడిపాల, యాదమరితో నియోజకవర్గ ఆవిర్భావం జరిగింది. 1983లో చిత్తూరు మండలంతోపాటు యాదమరి, తవణంపల్లె మండలాలు చిత్తూరు పరిధిలో ఉండగా.. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో చిత్తూరు నగరంతో పాటు చిత్తూరు రూరల్ మండలం, గుడిపాల మండలం పూర్తి స్థాయిలో చిత్తూరు అసెంబ్లీ పరిధిలోకి వచ్చాయి.

ఢిల్లీ పెద్దల ప్రచారం

ఇక రాజకీయ అభ్యర్థుల గెలుపు కోసం హేమాహేమీలు చిత్తూరులో ప్రచారం చేశారు. ఇందులో రాష్ట్రానికి చెందిన ప్రముఖుల నుంచి ఢిల్లీ నాయకుల నుంచి తమిళనాడుకు చెందిన వెండితెర తారల వరకు తమ అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు. 1972లో తమిళ సినీహీరో, ఏఐడీఎంకే పార్టీ అధ్యక్షులు ఎంజీఆర్ చిత్తూరులో ప్రచారం కోసం వచ్చారు. ఇదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన నీలం సంజీవరెడ్డి, జలగం వెంగళరావు, ఎన్టీఆర్, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు సైతం చిత్తూరులో వారి అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు. 2014 ఎన్నికల్లో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో 2019లో ఆయన మాటే శాసనంగా చిత్తూరు ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టారు. ఇక వీరితో పాటు జాతీయ నాయకులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, తమిళనాడుకు చెందిన అన్నాదొరై, శివాజీ గణేశన్, కామరాజ నాడార్ తదితరులు చిత్తూరులో ప్రచారాన్ని హోరెత్తించారు. 1972లో చిత్తూరులో ప్రతిపక్ష అభ్యర్థి తమిళనాడుకు చెందిన డీఎంకేకు చెందిన ఈరయ్య కావడం కొసమెరుపు.